కథానిక:

# ★ కోమలి కథ ★

రచన: యస్. బి. ఖార్

మహోన్నతమైన శిఖరంమీదినుండి ఏదో అతీతమైన సన్నని గొంతు నాకు వినిపిస్తూనే వుంది. వలేటిగడ్డ చలిగాలి స్పర్శ నన్ను యింకా చలితో కొరుక్కు తింటునే ఉంది. గోదావరితీరపు యిసుకతిన్నెలమీది ఎండా కాలపు చల్లని చంద్రికిరణాలు నన్ను వెర్రెత్తిస్తూనే ఉన్నాయి.

'రాజూ నన్నెందుకు బాధ పెడ్తావూ?' ఈ ఎడబాటు సహించలేను ... వెళ్ళకు ...' మేడమీది పిల్లతెమ్మెరల హోరులో కలిసిపోయి నా చెవుల్లోపడి యిప్పటికి మారు మోగుతూనే ఉన్నాయి ఆ మాటలు. ఏం చెయ్యను, నేను అసమర్థుణ్నేమో 'ఆ కోమలి నన్ను ప్రేమించిందా'— యింకా నాకు అర్థం కాని ప్రశ్న అది....

ఒకటి రెండుసార్లు మిత్రుడు సత్యం యింటికెళ్ళితే ఆమె కన్పించేది అదీ తలుపు చాటుగుండానో లేక ఓరగా కిటికీ అవతలి నుండో నన్ను చూసేవి రెండుకండ్లు. ఆ కండ్లలో యింతటి మమత యిమిడిఉంటుందని అనుకోలేదు మొదట.

నేను వ్రాసిన 'అరుణరేఖ' నాటకం ప్రదర్శిస్తామని ఆ ఊళ్లో యువకులు పట్టుబట్టారు. అప్పుడే దగ్గరయ్యాడు సత్యం. నా ప్రాణ మిత్రుడుగా భాగం పంచుకొన్నాడతడు. తరచు అచ్చుకాని నా కథల్ని తీసికెళ్ళి అభిప్రాయాలు, అవి వారి యింటివారివి చెప్తూ ఉండేవాడు. నన్ను ఎప్పుడూ ఆహ్వానించేవాడు యింటికి. సాహిత్యగోష్టిలోపడి మాటల్లో దెబ్బలాడుకొనేవాళ్ళం. అలా వారింట్లో గడిచేవి, నేను పోలవరంలో ఉద్యోగం చేసే రోజులు.

ఓ నాడు కొన్ని రేఖాచిత్రాలు తీసుక వచ్చాడు సత్యం.

'నీలో యింతటి కళ ఉందా! ఎప్పుడు నాకు చెప్పలేదేం?' ఆశ్చర్యం ప్రకటించాను.

'అబ్బె నా కళాఖండాలు కావు నా చెల్లెలివి' అన్నాడతడు. చిత్రాల్లో కళ ఉట్టిపడుతుంది. బాగున్నాయి అని మెచ్చుకొన్నాను యింకా సాధన అవసరం అంటూ చిత్రాల్ని బల్లపై వుంచా. 'ఆమెకు చిన్నప్పటినుండి బొమ్మలు గీచే అలవాటు ఉండేదట. పెండ్లియైన తర్వాత మానుకొంది ఓ సంవత్సరం క్రితం భర్త చనిపొయ్యాడట.'

పాపం! అనిపించింది నాకు. యింకా ఏవేవో చెప్తున్నాడు సత్యం, తన చెల్లెలి గురించి నేను సరిగా విననట్లు గుర్తు. నేను ఏవో సానుభూతి మాటలు చెప్పాను కాబోలు. సంభాషణ ఆరోజుకు ఆగింది.

మరోనాడు సత్యం కోసం వారింటికెళ్ళాను. 'లోపలికి రండి మాష్టరు' — ఓ స్త్రీ కంఠం. లోపలికెళ్ళి డ్రాయింగు రూముగా వాడుకొనే గదిలో కూర్చొన్నాను. 'సత్యం ఏమి చేస్తున్నా'డంటూ.

'అన్నయ్య యింట్లో లేడు ఊరెళ్ళాడు, తలుపు అవతలనుంచి, లేడా?— అయితే వస్తా.'

'ఉండండి మాష్టరు. మీతో పనిఉంది' ఆమె గొంతుకే గదిలో ఐదునిమిషాలు గడిపాను. ఆమె నన్నెందుకు ఉండమంది. సత్యం లేడు! యింట్లో సత్యం భార్య చెల్లెలు తప్ప చిన్నపిల్లలైనా లేరు. సత్యం తప్ప నాకు ఎవ్వరు కన్పించరు. యిప్పుడు ఎందుకు ఉండమంది ఆమె...ఆలోచిస్తున్నా.

ఆమె గదిలోకి వచ్చింది. నా చూపులు క్రిందికి నేలను చూస్తూ.

'ఈ బొమ్మ చూడండి' ఆమె బొమ్మను డ్రాయర్ మీద నా దగ్గరగా ఉంచింది. బొమ్మను తీసుకొన్నాను. ఆమెను పరికించి చూడాలని ఆకాంక్ష. బొమ్మను చూస్తున్నా. బొమ్మ మసకగా అగుపిస్తుంది కండ్లకు ఆ మసకలో ఆమె వచ్చినప్పుడు ఓ క్షణం ఆమె రూపం లీలగా అగుపిస్తుంది.

'ఆ బొమ్మకు పేరు పెట్టండి మాష్టరూ'

ఆమెవైపు చూచాను అందమైంది. యౌవ్వనం ఆమెను యింకా వదల్లేదు. వదులుగా జడ వేసుకొంది తల్లోపూలు, ముఖాన తిలకం లేదు. చేతికి గాజులు ఉండీఉండనట్లున్నాయి. ఆమెవైపు అదేపనిగా చూడటం కుసంస్కారమని బొమ్మవైపు చూచాను.

నీటిరంగుల చిత్రం. ఆమెకు చిత్రకళలో ఇంతటి పరిజ్ఞానం ఉన్నందుకు ఆశ్చర్యపోయాను.

'ఏం పేరుపెడ్తే బావుంటుంది మాష్టారూ?'

ఏమి మాట్లాడాలో తెలియటంలేదు నాకు. 'చిత్రం బావుంది' అని, బొమ్మను పరికిస్తున్నా ఆమె నావైపే చూస్తుందని నాకు తెల్సు నా ప్రవర్తన అసహ్యంగా ఉండకూడదని ఆమెవైపుకూడ చూడటం లేదు నేను. ఆమె దూరంగా ఎదుటి కుర్చీలో కూర్చొంది నన్నే చూస్తూ. నేను మౌనంగా

మళ్లా ఆమె అంది. 'పదిరోజులు కష్టపడి వేసాను...మీరు దానికి పేరు పెడ్తారని మీకోసం ఎదురుచూస్తున్నా—' పేరుపెట్టరూ— సితార్ మీటింది మాటలతో .

యింకా నేను మౌనం, బొమ్మనే చూస్తూ.

ఓ యువతి వాడిన పూలను చేత్తో పట్టుకొని చీకటిలో చెట్టునీడలో నిలబడి ఉంది. దూరంగా కొండలు, వాటిమీదనుంచి పొంగిపోరే సెలయేరు అర్థంకాని నీడలు – చెట్లు కాబోలు. అర్థనగ్నంగా ఆమె...'విరహిణి' ఆపేరు దానికి సరిపోతుందేమో, అదేఅన్నాను నేను.

'అవునండి. దానికి ఆపేరే పెడ్దామనుకొన్నానండి' ఆమె నేత్రాల్లో వెలుగు.

కళాకారిణి ఉద్దేశ్యంతో ఏకీభవించినందుకు నాలో అవ్యక్త అనుభూతి. ఆమెనే చూస్తూ నేను. ఆమె నేలను చూస్తుంది.

'విరహిణి ... విరహిణి' గొణుక్కుంది మెల్లగా ఆమె తలపైకెత్తుతూ.

'ఏదైనా పత్రిక్కి పంపించకూడదు' నేనన్నా.

నవ్వింది ఆమె మెల్లగా.

ఓ స్త్రీతో – అదీ పరాయిది. ఒంటరి గదిలో. నాకేదో అసభ్యత.

పంపించండి మీచిత్రాల్లో కళ.

'ఆచిత్రం మీకోసమే నండీ' నా మాటను త్రుంచేసింది. కొద్దిసేపు చిత్రాన్ని చూస్తూ నేను. నన్ను చూస్తూ ఆమె

నేనే ఈ బొమ్మను ఏదైనా పత్రిక్కి— అకస్మాత్తుగా ఆమెవైపు చూసాను. ఆమె కండ్లలో నీళ్ళు కన్పించాయి. తలవంచుకొని వుంది. నాకేదో బాధ. ఏమైనా పొరబడ్డానా మాటల్లో. లేదే. అంతే, ఆమె దుఃఖంలో భాగం పంచుకోలేకపోయాను

'వస్తా—' బయటికి అడుగులు వేస్తూ వాకిలి వరకు.

మాష్టారు – ఆగండి. ఆమె మాటల్లో ఆతురత. ఆగి ఆమెవైపే చూస్తూ నేను.

'యీ బొమ్మను తీసుకోండి ఆమెలో వెనుకటి విషాదాంశపు రేఖలు లేవు నవ్వుతూ కన్పిస్తుంది ఆమె. యిచ్చింది బొమ్మను, నాదగ్గరకొచ్చి, నాచేతికి ఆమె వేళ్ళ స్పర్శ. బొమ్మవైపుచూస్తూ తీసుకొన్నా. తిన్నగా యింటికే వెళ్ళాను. ఆమె బొమ్మను చూస్తూ ఆరోజు గడిచింది 'విరహిణి' బొమ్మ క్రింద వ్రాసాను. ఆమెగురించి ఆలోచించా. ఎందుకు ఆమె ఏడ్చింది. ఆ బొమ్మ నాకే ఎందుకు యిచ్చింది. 'విరహిణి – నా కెందుకో నవ్వు వచ్చింది. పిచ్చిగా మమతతో కూడి వుంటుంది నా నవ్వు.

రెండవరోజు వెళ్ళాను సత్యం యింటికి ఆమె కోసమే. ఆమె ఆరోజు నన్ను ఆహ్వానించింది. సత్యం లేడు. ఎప్పటిమాదిరే కుర్చుంది. మా మధ్యన మాటలు లేవు.

వస్తా – నేను వెళ్ళటానికి ఉపక్రమించాను.

ఆమె ఎదో చెప్పాలని ప్రయత్నిస్తుంది. కూర్చున్నా. మాయిద్దరిమధ్యన కాలం పరిగెత్తుతోంది. నా అసభ్యతను, అవతలికి నెట్టాను. ఆమెను తనివితీరా చూసాను. కుర్చీకి అతుక్కుపోయి తలవంచుకొని ఉంది ఆమె. అందమైన ఆమె ఊర్వశిలా అగుపిస్తుంది. నే వ్రాసే కథలో యీమె అందాన్ని వర్ణించాలి. నిండుగా పమిట కప్పుకొంది. అదేమిటో ఆమె కండ్లలో ముత్యాల్లాంటి కన్నీళ్ళు.

ఎందుకు ఆమెకు దుఃఖం. ఆలోచిస్తుంటే నాకెందుకో దిగ్భ్రాంతి.

మీ అన్నయ్య ఎప్పుడు వస్తాడు ?

జవాబు లేదు.

ఎందుకు ఏడుస్తున్నారు ?

ఆమె కండ్లలో నీరు ఆగలేదు. ఏరులా ప్రవహిస్తోంది. నీళ్ళతోనిండిన కండ్లతో ఆమె నావైపు చూచింది. ఆ చూపులో నన్ను ఓ కసాయి వాడి క్రింద జమ కట్టింది.

రెండు చేతులతో ముఖాన్ని దాచుకొని ఏడుస్తుంది వెక్కి వెక్కి.

నాలో చెప్పలేని సానుభూతి. బాధ. అకస్మాత్తుగా లోనికెళ్ళింది. ఆమెను గురించి నేనేం ఆలోచించేది. కొద్దసేపు అక్కడ గడిపి వచ్చేసా

ఆమె ఎందుకు ఏడుస్తుంది!— ఆమె ప్రవర్తనను మననం చేసుకొన్నా ఓ యంత్రం... అంతే దాన్ని నడిపేది...సత్యం... అతని భార్య...ఉద్దేశ్యం యిక ఆ సమస్యలు నన్ను వేధించుక తింటున్నాయి. యింకోవిధంగా ఆలోచించా. ఆమె ప్రేమిస్తుందేమో నిజంగానె– యింకా ఆ నిర్ధారణకు, రాకూడదు. ఆమె ప్రేమించదు. ఆమెను అనుకుంటె పాపం చుట్టుకొంటుంది. నాలో ఏదో తెలియని కుష్టత్వం ప్రబలుతోంది. నాకేదో అశాంతి యిక ఆ యింటి ఛాయలకు వెళ్ళదలుచుకోలేదు.

కాని నాకు ఆరోజు సాయంత్రమే దేవాలయంలో కన్పించింది. పూసెజ్జతో ఆమె. ఆమెకు దూరంగా వుండాలని సంది చాటుకు నేను. గన్నేరుపూలను కోస్తోంది. ఆమె. యింకా దూరంగా నేను. నాకు శాంతి కరువైంది దేవాలయంలో. బయిటకి అడుగులు పెద్దగా.

మాష్టారూ...ఓగ్గరగా పిలిచింది ఆమె.

ఆగాను. ఎందుకు ఆగాలి—...అగకూడదు. నడక వేగంగా.

మాష్టరూ...మాష్టరూ...ఏమిటి ధీనంగా దగ్గరగా నావెనుకనే... మండపందాటి—

ఆగక తప్పలేదు.

విన్పించటంలేదు— ఏమిటి ఆమెకు నామీద హక్కు—

సాయంత్రం రండి – మెల్లగా అంది.

గుడిలో ఆడ మగ. నాకేదో భయం. అసహ్యపు అసభ్యత.

మర్చిపోకండి...కాదు, యిప్పుడే పదండి.

రాత్రికివస్తా — నాతప్పించుకోవటం.

ప్రక్కన వెకిలినవ్వులు ... మనుష్యులు. ఆడ, మగ, నాకు భయం. రోత. ఆమెను వదలి నేను. సాగడికి దారి వెతుక్కొంటూ తలవంచుకొని వేగంగా.

ఏమిటి ఆమె చొరవ. ఎంతటి అసభ్యపు ప్రవర్తన. నేను ఆమె యింటి ఛాయలకు వెళ్ళకూడదు— నా ప్రతిజ్ఞ.

రెండురోజుల తర్వాత ఓ కుర్రాడు ఓ చీటి పట్టుకువచ్చి, వెకిలిగా నవ్వుతూ నాకిచ్చి పరారయ్యాడు. నాకు రోత ఎక్కువైంది దాన్ని చదివి.

'మీకే—రాండి—నన్ను నన్ను తప్పించుకోకండి. అన్నయ్య లేడు'—

ముక్కలు ముక్కలుగా చింపి చెత్తబుట్టకు కాదు రోడ్డుమీద – ప్రజల కాళ్ళక్రిందికి విసిరాను. ఆ కుర్రవాడినవ్వు నన్ను వెక్కిరిస్తోంది. లోకపువిషయాలు ఆమెకు తెలియవా? తెలిసే ఆమె యిలా చేస్తుందా?—

మళ్లా నాలుగురోజులకు సత్యం ఆహ్వానం వారింటికి. బజార్లో అగుపించి. వెళ్ళక తప్పలేదు. ఈసారి ఆమె టీ కప్పుతో – లోనికి వచ్చింది. తీసుకోక తప్పిందికాదు. ఆమెను గురించి సత్యం ఏదో ఏదో చెప్పుక పోతున్నాడు. ఆమె లోనికి వెళ్ళింది. సత్యం చెప్పేదాంట్లో సారాంశం – 'ఆమెకు తిరిగి ఏదో సంబంధం వెతికాడట. పెండ్లిచూపులకు రేపు సోమవారం వస్తారని, నన్ను కూడ రమ్మనమని పెద్దవారు లేరు కనుక నన్ను ఓ పెద్దగా నిలబడమని'

'ఆఫీసుపనిమీద రాజమండ్రి వెళ్ళాలి. తప్పదు.' నా తప్పు కోలు.

ఎలానో సర్ది నచ్చ చెప్పాలను కొన్నాడు. వప్పుకోలేదు నేను, నాయింట్లో ఆమె గురించి ఆలోచనలు. 'మంచిది పాపం పెండ్లి జరిగితే బాగుపడ్తుంది'.

సోమవారం రానే వచ్చింది. యింట్లో నేఉన్నా అనాడు, సత్యం పిలుపు. మరీ బలవంతం వాళ్ళింటికి వెళ్ళక తప్పలేదు పెండ్లి వారి కోసంకు ఎదురు తెన్నెలు. చీకటిపడింది. ఆమెను చూస్తూ— అంటె అప్పటికి నాకు

(తరువాయి 21 వ పేజీ)

నీవు. సముద్రపుటుప్పువు. ఆ కట్టుకథ విన డానికి చాలా ఉత్సాహంగా ఉన్నది. విన్నంత సేపు సరస్వతివని ఎట్లా అనుమానించగలను? ఇక్కడే నీకు నా చిన్ననాటి స్నేహితుడికి సారూప్యత ఉన్నది. తీరని ఆశలు నీలో చాలా ఉన్నాయి. అందుకే అన్నీ జరిగినట్లు అనుభవించినట్లు ఫీలవుతున్నావు. ఒక్కటి గ్రహించాను సరూ! నీ ఆశయాలు – ఆశలు నేను తెలుసుకున్నాను. ప్రేమించి పెళ్ళి చేసుకోవాలన్న ఆశ తీరలేదు. కాని అంతా జరిగినట్లే చెప్పావు నీ స్నేహితురాలికి.

ఎందుకూ పనికిరాని మనవంటి వాళ్ళకు దురభిమానం ఎక్కువ. రిక్షా తొక్కడం తప్పు కాదని తెలుసు. అయినా ప్రపంచానికి వెరచాను. రాత్రిపూట వెలుగును చూసే ధైర్యాన్ని కోల్పోయాను సరూ! తెలిసిన వాళ్లు ఎక్కడ కనబడతారో నన్న భయం పాముకన్న ఎక్కువగా పీడించేది. నేను తిరిగే వన్నీ చీకటిసందులు, చేసే బేరాలన్నీ చీకటిలోనే! నన్ను ఎవ్వరూ గుర్తించకుండా వేషం-భాష, పేరు మార్చినా భయం ఎక్కడికి పోతుంది. అందుకే రిక్షాను ఆంధ్రమహిళా సభ బిల్డింగ్స్ దగ్గరకు రిక్షా తీసుకు రాలేక రాలేకపోయాను. స్ట్రీటులైటు క్రిందకు నీవు వెళ్ళిన తరువాత ఆ వెలుగులో నిన్ను గుర్తించాను. క్షణకాలం మాత్రం ఈ ఉత్తరం చదువుతుంటే నీ వెంత బాధపడ్డావో అంత అనుభవించాను. ఇప్పుడు నాకే బాధాలేదు- నన్ను నమ్ము.

సరూ! నీవు నా రిక్షా ఎక్కడం అసహజం కాదు కాని కాకతాళీయమే! నా వంటివాళ్లు ఎందరు హైద్రాబాదులో నాలాగానే గుట్టుగా జీవితాన్ని దొర్లించుకుపోతున్నారో!

సరూ! రిక్షావాడిగా నేను గడుపుతున్న రహస్య జీవితంలో స్నేహితులు ఎందరో లభించారు. వాళ్ళది ప్రశాంతమైన జీవితం. నాకు తెలిసిన రిక్షావాళ్ళు వాళ్ళ భార్యా పిల్లల్ని రిక్షాల్లో ఎక్కించుకుని సినిమాకు పోవడం చూస్తుంటే అవ్యక్తమైన ఆనందం కలుగుతుంది. మల్లయ్య అనే అతను ఆనేవాడు 'మాఘామిలీని యివ్వాళ కారులో (రిక్షాలో) సినిమాకు తీసుకువచ్చాను. నువ్వు కూడా తీసుకురా గంగులూ' అని.

సరస్వతి! నువ్వు బాధపడుతున్నావా? ఛీ! ఛీ!! తప్పుకదూ! మనం చాలా ఆనందంగా ఉండాలి. మనమేమీ రూపాయి ఖర్చుపెట్టి లక్షలు సంపాదించాలన్న ఆశతో ఇతరుల కొంపలు తియ్యడంలేదు. స్వయం శక్తితో బ్రతుకుతున్నాం. ఈ తిండి మనకు జీర్ణమవుతుంది. ఆ తృప్తి మనకు ఉంటుంది. దేముడు మన్ని ఆదరిస్తాడు. మనకు అదే బలం ఎటువంటి హృదయ దౌర్బల్యము ఉండ కూడదు ఏ బలహీనత ఉండకపోవడమే బలం

తిరుగు టపాలో నీ నుంచి జాబు రావాలి. ఏమని?– స్వాప్నిక జగత్తులో విహరించడం లేదని, నేలవిడచి సాము చెయ్యడంలేదని తెలుపుతూ వ్రాయాలి. ఈ ఉత్తరం ఎందుకు వ్రాశానో తెలుసా? నిన్ను బాధించాలని కాదు. యథార్థస్థితి తెలియజెప్పాలని వ్రాశాను. మనమున్న స్థితినిమించి ఆలోచిస్తే భవిష్యత్తు చెడిపోయే ప్రమాదం ఉన్నది. అందుకే నీకు జీవితం గురించిన నిజం చెబుదామని వ్రాశాను.

బాధపడుతున్నావా? ఎందుకు కన్నీళ్లు? ఛీ! ఛీ!! కన్నీళ్ళు తుడుచుకుని ధైర్యంగా నిలబడు—

ఎప్పుడూ నీవాడు

రాజు

ఆదోలా మనస్సు నిలచిపోయింది. ఏదో చురుకుమంటు సూది ద్వారా శరీరంలోకి ఎక్కించినట్లయింది. 'నేను అదృష్టవంతురాలిని' అనుకుంది సరస్వతి శ్వాస శ్వాసకు.

## గ్రంథ సమీక్ష

(9 వ పేజీ తరువాయి)

ఇంపలి పద్యము చక్కని కవిత్వసరళిలో రసజ్ఞుల రంజిల్లజేయుచున్నవి. ఈ గ్రంథముయొక్క తమిళ మూలము, తిరుపతినందలి శ్రీ వెంకటేశ్వర, శ్రీ గోవిందరాజస్వామివార్ల ఎదుట ప్రతిగురువారము కీర్తింపబడుటవల్ల, ఈ కావ్య ప్రాముఖ్యము తెలియును.

ఇట్టి ఉత్తమ కావ్యమును రసగుళికవలె తియ్యని తెలుగులో, సుప్రసిద్ధ రచయిత శ్రీమాన్ మాడభూషి గోపాలాచార్యులవారి కలంనుండి వెలువరింపజేయుట చాలా ఉచితముగా నున్నది.

భావసమైక్యతయొక్క అవసరము ఎంతైనా ఉన్న ఈ రోజులలో, అన్యభాషా సాహిత్యమును ఆంధ్రప్రజలకు అందిస్తూ సారస్వతపూజ, సంఘసేవ చేస్తున్న శ్రీ గోదా గ్రంథమాలవారు ఎంతైనా అభినందనీయులు.

—కె. ఆర్. కె. మోహన్.

## కోమలి కథ

(6 వ పేజీ తరువాయి)

మూడుసార్లు టీ యిచ్చి వెళ్ళింది ఓ విధంగా ఆరోజు పెండ్లి యింటర్వ్యూనాడే అయిందది. ఆమె నావైపే కండ్లు ఆర్పుతూ నీలికండ్లతో నిండుగా పూలెట్టుకొని కుంకుమతో కన్పించింది.

రాత్రి నాగదిలో నేను తియ్యటి కలలతో నిద్దురపోయ్యాను. కలలో ఆమెను పెండ్లిచేసుకొన్నాను. మేము గోదావరి ఒడ్డున యిసుక తిన్నెలమీద, వెన్నెలరాత్రులు, చెట్టుపట్టాలతో గడుపుతున్నాం. తెల్లగా తెల్లవారింది. కల కరిగింది... నాలో నిస్సత్తువ – ఆరోజు నాకు జ్వరం వచ్చింది. నా జ్వరం విషయం సత్యానికి, ఆ తర్వాత ఆమెకు తెలిసి ఉంటుంది. ఆమె నాయింటికి సంధ్యవేళ వచ్చింది ఒంటరిగా.

నాకు భయం. ప్రజలేమనుకొంటారోనని అది అడిగాను నేను.

పలకలేదు ఆమె. చివరగాఅంది 'యింకా నన్ను అర్థం చేసుకోలేదా?' అని ఏమని అర్థం చేసుకోను. ఆమె యంత్రం. నా మాటలు పెకిలి రాలేదు. రానివ్వలేదు. మా అక్కయ్య కూతురు విజయకుమారి, మనస్సులో– కండ్లముందు నిలబడింది విజయ నవ్వుతూ–

తలవద్దకుచేరి నుదురు రాస్తుంది ఆమె. నేను వద్దనలేదు. ఆ స్పర్శానుభూతి బావుంది. కాని మనస్సులో ఏమిటో భయం.

'యిక్కడ మీరు ఒక్కరే ఏం ఉంటారు మా యింటికి వచ్చెయ్యకూడదు?'

'ఏం పర్వాలేదు నాకు అదే తగ్గిపోతుంది ఉత్తజ్వరమేగా.'

'మాయింటికి రాకూడదు?'

నేను ఆమెకు ఏవో నీతులు చెప్పాలనుకొన్నా. ఆమెను యిక్కడనుండి పంపించేయాలనుకొన్నా. కాని ఆమె స్పర్శ దివ్యానుభూతినుండి తేరుకో లేకపోయ్యాను.

ఆమె ప్రేమను వ్యక్తం చేసుకొంది ఆరాత్రి తెల్ల తెల్లవారు తుండగా నన్ను రమ్మనమని బ్రతిమిలాడి నేను వప్పుకోపోతే వెళ్లిపోయింది. 'యంత్రం' అని నవ్వుకొన్నా. తర్వాత నాకు జ్వరం ఎక్కువైంది. మా ఊరు వెళ్ళాను. మెడికల్ లీవు పెట్టవలసివచ్చింది నెలరోజులు. తర్వాత నాకు ట్రాన్స్‌ఫర్ వచ్చింది.

కోమలికథ యింతటితో ఆగిపోయింది కదా అనుకొన్నా. కాని——

పోలవరం వెళ్ళాను. సామాను సర్దుతున్నా అప్పుడే వచ్చింది కోమలి నా గదికి.

'వెళ్లుతున్నావా?' ఆమె వచ్చి రాగానే అన్నమాటలవి. నేనేం మాట్లాడలేదు.

'నన్నొదలి వెళ్ళకు రాజూ'...ఆమె కండ్లనుండి నీళ్లు. నేను తలవంచుకొని సామాన్లు సర్దుతున్నా. ఆమె ఏడుస్తోందని నాకు తెలుసు.

'నన్ను అన్యాయం చెయ్యకు. నీవు లేంది ఎలా బ్రతకను' యింకా ఏవేవో అంది ఏడుస్తూ - వాటిని నేను వినదలుచుకోలేదు. కాని——'ఆమె ఒకరు నడిపితే నడిచే యంత్రం కాదేమోనని అనుమానం.'

ఏం చెయ్యను నేను. ఊరు వదలిపెట్టి పోయ్యేముందు ఆమె ప్రేమ అర్థమైంది నాకు. ఏమో దాన్లో నటన ఉందేమో - ఎలాగంటె వస్తుండగా సల్పెం బజార్లో కన్పించాడు. తలవంచుకొని నన్ను చూచి చూడనట్టు వెళ్లాడు.

ఏమిటో కోమలి ఆనె చివరిమాటలు గుర్తుకొస్తున్నాయి. 'కోమలి ఏ సుఖం ఆశించి నాకు అంత దగ్గరకు వచ్చిందో' యింత వరకు అర్థంకాని ప్రశ్న.




# ★ డాక్టరు చక్రవర్తి ★

## ఆదుర్తి కిరీటంలో మరో రంగుటీక

ఒక ఉత్తమకథ - చేయితిరిగిన మేటి తారాగణం, అత్యుత్తమ దర్శకత్వం - శహబాష్ అనదగ్గ సాంకేతిక విలువలు - ఒక చిరస్మరణీయమైన దృశ్యకావ్యం కావడానికి ఇంతకంటె ఇంకేమి కావాలి? అరుదుగా సమకూరే ఈ సాధనసంపత్తి అన్నీ ఉన్న అరుదైన ఉత్తమచిత్రాల కోవకి చెందుతుంది డాక్టరు చక్రవర్తి.

నవల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కుమారి కోడూరి కౌసల్యాదేవి విరచితమైన "చక్రభ్రమణం" విశేషంగా జనాదరణ పొందింది. గ్రంథపఠనాభిరుచి ఉన్న ప్రతివారూ దానిని చదివి ఆనందించారనే చెప్పవచ్చు. ఈ కథలో ప్రత్యేకించి ఇతివృత్తంలో క్రొత్తదనం లేకపోయినా, సన్నివేశాల చిత్రీకరణలో, ఎంతో క్రొత్తదనం ఉంది. అంతే కాదు పాత్రలు ఎంతో సహజంగా ఉంటాయి.

మరిపెంపు చెల్లెలు కడసారికోరిక మేరకు, తను ప్రేమించిన శ్రీదేవిని విడనాడి, బావ చెల్లెలు నిర్మలను పెళ్ళాడుతాడు డాక్టర్ చక్రవర్తి. అక్షరజ్ఞానము వినా ఆత్మసంస్కారములేని నిర్మలతో జీవితం అతనికి అసంతృప్తిగా వుంటుంది ఆసమయంలో తన ప్రియస్నేహితుడు రవియొక్క భార్య మాధవితో పరిచయం కలుగుతుంది. ఆమె ఉత్తమ సంస్కారము కలదే కాకుండా, ఉత్తమరచయిత్రి, చిత్రకారిణి, ఆదర్శగృహిణి. అతని కళాహృదయం, ఆమెలో తన చెల్లెలును చూసుకుంటూ తృప్తిపడుతుంటుంది ఇది నిర్మలకు అసూయ కల్పిస్తుంది. ఈ అసూయ ఫలితంగా ఆమె ఇంటిని నరకంగా మారుస్తుంది. అంతే కాక, రవికి భార్యపై అనుమానాన్ని కల్పిస్తుంది. రవి మాధవిని పరిత్యజిస్తాడు. కాని నిజం త్వరలోనే బయటపడి ఎవరి తప్పులు వాళ్లు దిద్దుకుని బుద్ధిగావుండి సుఖాంతమవుతుంది.

ఇటువంటి సాంసారిక ఇతివృత్తంకల కథలు ఇంతకుమున్ను చాలా సినిమాలలో వచ్చాయి, ఇటువంటిది ఈ చిత్రాన్ని, హృద్యంగమముగా చిత్రించడమనేది కత్తిమీద సామువంటిది. ఇందులో కృతకృత్యులయ్యారు దర్శక, రచయితలు.

కథను సినిమాకు అనుకరించిన గొల్లపూడి మారుతీరావు, సంభాషణలు వ్రాసిన ఆత్రేయ కృతకృత్యుల య్యారు. రాజేశ్వరరావు సంగీతం అన్నపూర్ణ వారి సాంప్రదాయానికి తగ్గట్టుంది. సెల్వరాజు ఫోటోగ్రఫీ నేత్రపర్వంగా ఉంది. పైగా హైదరాబాద్‌లోని, నాగార్జున సాగర్‌లోని అంధ్రసీమ అందాల్ని ప్రేక్షకులకు అందించింది.

అన్నిటినీమించి ఆదుర్తి దర్శకత్వం ఇందులో మరోమెట్టుపైకి వెళ్ళింది. చిత్రం ఆద్యంతము ఎక్కడా విసుగుజనించకుండా నల్లేరుపై బండివలె సాగించడములో ఆయన కృతకృత్యులయ్యారు. చిత్రం ప్రతి ఫ్రేంలోను ఆయన హస్తముద్ర స్పష్టంగా గోచరిస్తూనే ఉంది. అయితే ఒకటి రెండు పొరబాట్లు దొర్లాయి. అవి, చక్రవర్తికి మాధవియొక్క అముద్రిత నవలను చదవడానికి ఇస్తాడు. ఇచ్చినప్పుడు అది కాగితాలు కూపముగ ఉంటుంది. చక్రవర్తి దానిని తిరిగి ఇచ్చివేసిన నాడు అది బైండుపుస్తకం ఆకారంలో ఉంటుంది.

(తరువాయి 4 వ పేజీ)